# లాలి పాట

నిదురపో ముత్యమా! నా తప: ఫలమా
నిదురపో నెమ్మదిగా నిదురపోవయ్యా

విశాల జగతి నాథుడవు
చక్కగా చెక్కించి పూలతో నించిన ఉయ్యాలలో ఊగి
నిదురపో! నా శిరోరత్నమా! నే పాడెద! నిదురపో!

ఎందుకీ కన్నీరు, ఆపవే నా పాప!
ఎవరు కొట్టిరి నిన్ను లాలించు చేతితో
కనుమూసి నిదురపో కనుపాప ముత్యమా

కమ్మగా తినుపించు తల్లి నిను కొట్టెనా
బుజ్జగించెడు చేత అక్కయ్య కొట్టెనా
పాలిచ్చి పాలించు అవ్వ నిన్ను కొట్టెనా
పూగుత్తితో మామయ్య కొట్టెనా
కాటుక తీర్చెటి అత్తమ్మ కొట్టెనా
చెప్పవయ్యా తండ్రీ చెప్పరా బాబూ!
చెప్పి నీవూ చక్కగా నిదురపోరా!

**Source:** ఎన్.వానమామలై గారు వ్రాసిన లాలి పాటల సంకలనం

**Keywords: lAli pATalu, lAli pATa, vAnamAmalai gAri pATala sankalanam, telugu lO lAli pATa, nidurapOrA, attamma, mAmayya, avva, akkayya, amma, mutyamA**